ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
గురువారం | 10 అక్టోబరు, 2024 | పేజీలు :7

## మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్,

### వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి



**ప్రజా పక్షం/ వేములవాడ :** వేములవాడ పట్టణం రుద్రవరం గ్రామం ఆర్ అండ్ ఆర్ కాలనీ చెందిన ఎండి యూసుబ్, తండ్రి ఇస్మాయిల్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాల నుండి నేషనల్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విలేఖరిగా పనిచేస్తున్నానని, మల్యాల గ్రామనికి చెందిన రొండి చంద్రయ్య అనే వ్యక్తికి, అదే రంగంలో పనిచేస్తున్న చొక్కాల వనజ, పీసరి శ్రీనివాసుల ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో విలేఖరిగా చేర్పించి, అక్రిడేషన్ కార్డులు ఇప్పించి తద్వారా ప్రభుత్వం నుంచి వచ్చే బెనిఫిట్స్ పొందవచ్చని, డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని ఆశ చూపి, అతని నుండి డబ్బులు వసూలు చేసి మోసం చేశారని. ఇదే విధంగా రామన్నపేట గ్రామానికి చెందిన ఆరుట్ల ఆది మల్లయ్య కు కూడా అసైన్డ్ భూమి ఇస్తానని డబ్బులు వసూలు చేశారు. ఈ ఫిర్యాదు పై చందుర్తి పోలీస్ స్టేషన్లో కేసు కాగా గతంలో చొక్కాల వనజ మరియు కీసర శ్రీనివాస్ లను అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. అప్పటి నుండి తప్పించుకుని తిరుగుతున్న ఎండి యూసుబ్ ను అదుపులోకి తీసుకొని జ్యూడిషియల్ రిమాండ్ కి తరలించడం జరిగిందని ఏఎస్పీ తెలిపారు. మీడియా పేరుతో అమాయకులను మోసం చేస్తూ డబ్బులు దండుకుంటున్నార, ఇలా మోసం చేస్తున్న వ్యక్తులపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని. మీడియా పేరుతో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# పోలీస్ శాఖ వార్షిక క్రీడా సంబరాలు

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.
- గంజాయి రహిత తెలంగాణ రాష్ట్రంగా తయారు చేయడమే లక్ష్యంగా చర్యలు.
- 2036 ఒలింపిక్ పతకాల సాధనే లక్ష్యంగా స్పోర్ట్స్ పాలసీ రూపకల్పన
- పోలీస్ స్పోర్ట్స్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్.



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ప్రశాంతమైన మంచి భద్రతతో కూడిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దడంలో పోలీస్ శాఖ పాత్ర ఎనలేనిదని, ఇటువంటి పోలీసు శాఖకు క్రీడా పోటీల నిర్వహణ ద్వారా వారి ఒత్తిడి కొంత తగ్గుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్ల అంబేద్కర్ స్టేడియంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న రెండవ పోలీస్ వార్షిక క్రీడా సంబరాలు ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా మహిళలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాపోటీల నిర్వహణ వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలతో స్నేహభావం పెరగడానికి ఉపయోగపడుతుందని అన్నారు. క్రీడలు అంటే ప్రత్యేక ఆసక్తితో వాలీబాల్ పోటీలలోపాల్గొని మంచి బహుమతుల సైతం తాను సాధించానని ప్రభుత్వ విప్ తెలిపారు. క్రీడా పోటీలలో పాల్గొన్న సిబ్బంది అందరికి ప్రత్యేక అభినందనలు. అందరికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇటివలే మానేరు వాగులో ఆత్మహత్యకు ప్రయత్నించిన వృద్ధురాలు కాపాడిన కానిస్టేబుల్‌ను అభినందిస్తూ సర్టిఫికేట్ క్యాష్ప్రైజ్ అందజేసి సత్కరించారు. విజేతలు వీరే మొదటి బహుమతి డి.ఆర్. రేంజర్స్ రెండో బహుమతి డిఆర్ హంటర్స్ బెస్ట్ అథ్లెట్ మెన్ రాజా తిరుమలేష్. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూపా రెడ్డి, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ, దసరా వేడుకలకు అన్ని ఏర్పాట్లు

* ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్.



**ప్రజాపక్షం / ధర్మపురి :** గురువారం, శనివారం జరుగనున్న సద్దుల బతుకమ్మ, దసరా పండుగ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయాలని ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం మున్సిపల్, రెవెన్యూ, పోలీస్, దేవాలయ అధికారులతో కలిసి విప్ లక్ష్మణ్ కుమార్ గోదావరి నది తీరంలో ఏర్పాట్లను పరిశీలించారు. బతుకమ్మలను అర్ధరాత్రి వరకు నది నీటిలో నిమజ్జనం చేయనున్నందున తీరంలోని మంగలి ఘాట్, సంతోషిమాత ఘాట్ వద్ద పారిశుధ్య పనులు, ప్రత్యేక లైటింగ్, త్రాగునీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు చేయాలని సూచించారు. అదే విధంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ పక్షాన అవసరమైన బందోబస్తు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం దసరా వేడుకల శమీ పూజలు నిర్వహించనున్న జంబి గద్దె వద్ద పరిశీలించారు ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. నాయకులు ఎస్. దినేష్, చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, సింహరాజు ప్రసాద్, ఎండి. రఫియోద్దిన్, అశెట్టి శ్రీనివాస్, సంగి శేఖర్,వొజ్జల లక్ష్మణ్, తహశీల్దార్ కృష్ణ చైతన్య, మున్సిపల్ కమిషనర్ గంగాధర్, దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ గంగాధర్ పాల్గొన్నారు.

# గోదావరి నదిలోకి ఆల్కహాల్ ఫ్యాక్టరీ వ్యర్థాలు.?

### నది నీటి పై తేలియాడుతున్న తెల్లటి నురుగు కలుషితమవుతన్న గోదావరి జలాలు..



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** తెలంగాణకు సరిహద్దు ప్రాంతమైన మహారాష్ట్రలోని నాందెడ్ జిల్లా ధర్మాబాద్ తాలూకా బాలపూర్ గ్రామ శివారులోని ఆల్కహాల్ ఫ్యాక్టరీ నుండి వచ్చిన వ్యర్థాలు తెల్లటి నురగ రూపంలో గోదావరి నది జలాలపై దర్శనమిచ్చాయి.ఆల్కహాల్ ఫ్యాక్టరీ నుండి వేలువడే పొగతో అర్జీయూకేటి విద్యార్థులు,స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అల్కహాల్ ఫ్యాక్టరీలో అల్కహాల్ తయారీకి ఉపయోగించిన అనంతరం వెలువడే వ్యర్థాలను సంబంధిత ఫ్యాక్టరీ యాజమాన్యం కాలువల ద్వారా గోదావరి నదిలోకి వదిలేయడం పరిపాటిగా మారింది.ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభం ముగింపు సమయాలలో వర్షాలు అధికంగా కురిసే రోజులలో వ్యర్థాలను కాలువ ద్వార నదిలోకి వదిలేలా ఏర్పాటు చేశారు.రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు అల్కహాల్ ఫ్యాక్టరీలో నుండి వ్యర్థాలను నదిలోకి వదిలారు.దీంతో బాసర పుణ్యక్షేత్రం గోదావరి మొదటి ఘాట్ నది నీటి పై తెల్లని నురుగా,వ్యర్థాలు,దర్శనమిస్తున్నాయి.అందువల్ల కొన్ని రోజుల పాటు నీరు రంగు మారుతూ వస్తుంటుంది.నదిలో పుణ్య స్నానాలు చేస్తున్న భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.గోదావరి జలాలు కలుషితమవుతన్నా సంబంధిత అధికారుల చర్యలు నామమాత్రంగానే ఉన్నాయి.నదిపై తెల్లని నూరుగ,వ్యర్థ పదార్థాలు అర్జీయూకేజీ యూనివర్సిటీ,బాసర పట్టణానికి త్రాగునీరు సరఫరా అయ్యే ట్యాంకుల వద్ద చేరి ఉంటుంది.గోదావరి నదిపై ఏర్పాటు చేసినమోటర్ల ద్వారా నీటిని పైప్ లైన్ తో అర్జీయుకేటీలోని తొమ్మిది వేల మంది విద్యార్థులతో పాటు సిబ్బందికి నీటిని సరఫరా చేస్తున్నారు.బాసర పట్టణానికి సైతం గోదావరి నుండి ఉదయం సాయంత్రం నీఇ సరఫరా ఫిల్టర్ బెడ్ ద్వారా జరుగుతుంది.ఆ నీటిని త్రాగడం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గతంలో ఇదే విషయమై పలుమార్లు జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఆల్కహాల్ ఫ్యాక్టరీ వ్యర్థాలు నదిలోకి రాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు,రైతులు అర్జీయూకేటి అధికారులు విద్యార్థులు కోరుతున్నారు.

**సాగు పంటలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం..**

గోదావరి నదిలో మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా ధర్మాబాద్ తాలూకా బాలాపూర్ ఆల్కహాల్ ఫ్యాక్టరీ వ్యర్థాల వల్ల తెలంగాణ రాష్ట్రం లోని పరివాహకా ప్రాంతాల సాగు పంటలపై ప్రభావం చేపే అవకాశముందని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు.నదిలో ఆల్కహాల్ ఫ్యాక్టరీ నూరుగు వ్యర్థ పదార్థాల వల్ల పంటల సాగుకు ఆ నీటిని ఉపయోగిస్తుండడంతో పంటల దిగుబడి పై ప్రభావం చేపే అవకాశముంటుందని,పంటలకు కొత్త రకమైన తెగుళ్లు వచ్చే అవకాశం ఉంటుందని స్థానికులు,రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పెద్దమ్మ దేవాలయంపై ప్రజా అభిప్రాయ సేకరణ

హుజురాబాద్ ఆర్‌డిఒ రమేష్ బాబు

**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండల పరిధిలోని కొత్తగట్టు గ్రామంలో జాతీయ రహదారి నిర్మాణంలో పెద్దమ్మ దేవాలయం పోతుండడంతో గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. కొత్తగట్టు గ్రామానికి చెందిన మత్స్యకారులు మత్స్యగిరీంద్ర స్వామి గుట్ట ఎదురుగా గతంలో మత్స్యకారులు పెద్దమ్మ దేవాలయాన్ని నిర్మించారు. అప్పటి నుంచి గ్రామానికి చెందిన మత్స్యకారులతో పాటు గ్రామస్తులు పూజలు చేస్తున్నారు. ఇటీవల కరీంనగర వరంగల్ జాతీయ రహదారి విస్తరణలో పెద్దమ్మ దేవాలయం పోతుండడంతో పరిహారం కేవలం ఆలయ భవనానికి నిధులు మంజూరు చేయకపోవడంతో విగ్రహాలకు నిధులు మంజూరు చేయకపోవడంతో విగ్రహాలకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌తో పాటు స్థానిక ఎమ్మెల్యే కవ్వంపలి సత్యనారాయణకు వినతి పత్రం అందజేశారు. కొత్తగట్టు గొల్లపల్లి గ్రామాలకు చెందిన కొంతమంది ఇండ్లు రోడ్డు వెడల్పులో పోతుండడంతో పరిహారం రాలేదని అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో మత్స్యకారులు గ్రామస్తులతో ఆర్డీవో రమేష్ బాబు ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ఉన్నగాంధీ విగ్రహం రోడ్డు వెడల్పులో పోతుండగా విగ్రహాన్ని తీస్తుండగా దెబ్బతీసింది. సంబంధింత శాఖకు ప్రతిపాదనలు పంపుతానని ఆర్డీవో స్పష్టం చేశారు. కాగా పెద్దమ్మ దేవాలయంతో పాటు విగ్రహాల పరిహారం ఇప్పించేందుకు సంబంధిత కాంట్రాక్టర్‌తో సమావేశం నిర్వహిస్తానని మత్స్యకారులకు ఆర్డీవో సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భాస్కర్, ఎంపిడివో ప్రభాకర్, మత్స్యకారుల సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల తిరుపతి, కార్యదర్శి పిట్టల సమ్మయ్య, మత్స్యగిరీంద్ర స్వామి ఆలయ చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కిషన్ రావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాలోత్సవాలను ఘనంగా నిర్వహించాలి




**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**బాలోత్సవాలను అందరి భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహిద్దామని జెవివి జిల్లా అధ్యక్షులు కోయాడ నర్సింలు అన్నారు. బుధవారం ట్రస్ట్ కార్యాలయంలో జిల్లా బాలోత్సవాల్లో భాగంగా పబ్లిసిటీ కమిటీ బాధ్యుల సమావేశం నిర్వహించగా దీనిలో బాలోత్సవ కమిటీ కోశాధికారి కె.రామ్మోహన్‌రావు, బాధ్యులు శ్రీనివాస్, మధు, అనిత, విఘ్నేష్, సురేష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో బాలోత్సవాల ప్రచార విజయవంతానికి కరపత్రాలు, బ్రోచర్లు ముద్రించాలని, అలాగే ముఖ్యమైన సెంటర్లలో ఫ్లెక్సీలో, పోస్టర్లు వేయాలన్నారు. ప్రచార మాధ్యమాలైన ప్రింట్, సోషల్ మీడియాను వాడుకోవాలని దీనికి మధు, అనిత, వి ఘ్నేష్‌లను బాధ్యులుగా స్టేజీ ఆవరణలో స్లోగన్స్ సెలక్ట్ చేయటానికి శ్రీనివాస్‌తో పాటు కమిటీ బాధ్యత తీసుకోవాలని నిర్ణయం చేశారు.

# నవరాత్రి ఉత్సవాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :**బాగులావాడలో నిర్వహిస్తున్న దుర్గాదేవి ఉత్సవాలలో సరస్వతి దేవి అలంకరణ లో అమ్మావారు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఆ కాలనీ కి చెందిన కడారి వెంకటరమణ స్వాతి దంపతుల కుమార్తె త్రిషకకు శ్రీమాన్ ఇందూరి ఆచార్య కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో చిన్నారి కి అక్షరాభ్యాసం అనేది విద్యారంగంలో పిల్లల కు చేసే ఒక ముఖ్యమైన ఆచారం ఇది ప్రధానంగా వర్ణమాల లేదా అక్షరాలను నేర్పించడాన్ని సూచిస్తూ భారతీయ సాంస్కృతిలో ఒక ప్రవితమైన విద్యారంగ కార్యక్రమం గా భావించబడుతుంది.ఈ కార్యక్రమం పిల్లల భవిష్యత్తు విద్యకు మౌలిక ఆధారం కల్పిస్తుంది.

# క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుంది



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్:**క్రీడలతో మానసికొల్లాసం కలుగుతుందని సిర్పూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. కాగజ్‌నగర్ మండలంలోని ఆరెగూడ గ్రామ పంచాయతీలో పరిధిలో నిర్వహిస్తున్న వాలీ బాల్ టోర్నమెంట్‌ను వారు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యానికి, సామాజిక సమగ్రతకు, యువతకు మంచి అవకాశాలు కల్పించడానికి దోహదపడతాయని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు యువతలో క్రీడల ప్రోత్సాహనికి ప్రాముఖ్యతను చాటారని తెలిపారు. ఈ టోర్నమెంట్ గ్రామంలోని యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు వారిని సాంఘీకంగా చైతన్యవంతులుగా మార్చేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా క్రీడాకారులు పాల్గొనవచ్చని కమిటి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యామ్‌రావు, కో ఆర్డినేటర్ ఎంఎ సలీం, యూత్ కన్వీనర్ కాసిపాక రాజు, కాగజ్‌నగర్ మండల కన్వీనర్ ఆవుల రాజ్‌కుమార్ యాదవ్, సీనియన్ నాయకులు, మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్, కాగజ్‌నగర్ మండల కో కన్వీనర్ అంజన్న, సత్తయ్య, సోమయ్య, రవి, ప్రకాష్, సాయి, గ్రామ పెద్దలు, యువత, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ నిమజ్జనంలో మహిళలకు ఇబ్బంది కలగవద్దు

మంథని డి.ఎల్.పి.ఓ సతీష్



**ప్రజాపక్షం/రామగిరి:**బతుకమ్మనిమజ్జనంలో మహిళలకు ఇబ్బంది కలగవద్దని మంథని డీ.ఎల్.పీ.ఓ కొమ్మెర.సతీష్ అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో పలు పనులను బుధవారం ఆయన పరిశీలించారు. బతుకమ్మ నిమ్మజన ఏర్పాట్లను పరిశీలించారు. పారిశుధ్యం పై నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ పనులు పూర్తి చేయాలని కోరారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులు తనిఖీ చేశారు. ఈయన వెంట పంచాయితీ కార్యదర్శిగంగుల.సంతోష్,కారోబార్‌కొండపర్తి శ్రీనివాస్ ఉన్నారు.

# ప్రత్యేక పూజలో పాల్గొన్న భూక్యా నాయక్



**ప్రజాపక్షం/ఖానాపూర్:**ఖానాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఖానాపూర్ పట్టణం విద్యానగర్ కాలనీలోని దుర్గామాత వద్ద ఈరోజు ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం విద్యానగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి దైవ కార్యక్రమం ఉన్నా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అమ్మవారి ఆశీస్సులు పొందడం సంతోషంగా ఉందని అమ్మవారి దయతో ప్రజలందరికీ శుభం కలగాలని,ప్రతి ఒక్కరికీ అన్ని విధాల మంచి జరగాలని అమ్మవరి కరుణతో ప్రతి ఒక్కరికీ అన్ని విధాలా మంచి జరగాలని అమ్మవారి కరుణతో ప్రతి ఒక్కరి జీవితంలో అరిష్టాలు తొలగిపోయి శాంతి,సౌభాగ్యాలు కలగాలని ప్రజలంతా ఆయురారోగ్యలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,విద్యానగర్ దుర్గామాత ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి-కొడుకుల దుర్మణం..



**ప్రజాపక్షం/నర్సాపూర్ జి :**విధులకు హాజయ్యేందుకు బయలుదేరిన కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం కబళించడంతో కుటుంబంలో వి షాద ఛాయలు నెలకొన్నా యి .కుటుంబ పెద్ద అతని కుమారుడు దుర్మరణం చెందగా భార్య కూతురికి తీవ్ర గాయాలయ్యాయి.ఎస్సై హన్మాండ్లు తెలిపిన వివరాల ప్రకారం. ..లోకేశ్వరం మండలంలోని మన్మధ్ గ్రామానికి చెందిన సంగెం సురేష్(27) అదే గ్రామంలో గల విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు దసరా సెలవుల్లో భార్యా పిల్లలతో పాటు అత్తగారి గ్రామం అయిన ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం,కుచులాపూర్ గ్రామానికి ఎపి.16సిజె.2827 సెంబర్ గల కారులో వెళ్లారు.ఈరోజు విధువలకు హాజరయ్యేందుకు ఉదయం అత్తగారి ఇంటి నుంచి కారులో బయలుదేరిన ఆయన 30 నిమిషాల్లో గమ్యం చేరుతారనుకునేలోగా నర్సాపూర్ జి మండలంలోని నందన్ ఎక్స్ రోడ్ సమీపంలో నిర్మల్‌బైంసా 61వ జాతీయ రహదారిపై కారు ముందరి టైర్ బ్లాస్ట్ కావడంతో కార్ అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో ఆయన కుమారుడు దీక్షిత్ కుమార్(7) సంఘటనా స్థలంలోనే మృతి చెందగా,తీవ్రంగా గాయపడిన ఆయనతో పాటు భార్య ప్రియాంక,కూతురు తనిష్క చికిత్స కోసం నిర్మల్ ప్రభుత్వ ధవాఖనకు తరలించారు.ఇక చికిత్స పొందుతూ సంగెం సురేష్ మృతి చెందారు.భార్య ప్రియాంక ఎడమ కాలికి గాయం కారణంగా ఆధునిక చికిత్స కోసం హైదరాబాద్ యశోదకి పంపినట్లు డ్యూటీ డాక్టర్ తెలిపారు.సంగం సురేష్ అత్తగారైన మాచర్ల లక్ష్మి తగు చర్యల గురించి దరఖాస్తు చేయగా ఎస్ఐ హన్మాండ్లు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం..



**ప్రజాపక్షం/కుంటాల :**మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన గామీణ ఉపాధి హామీ శాఖలో ఫీల్డ్ అసిస్టెంట్ గా నిధులు నిర్వహిస్తున్న గైని రాందాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే,కల్లూరు గామ క్రికెట్ క్లబ్ కే.సిసి మిత్ర బృందం అందరు కలిసి ఆ బాధిత కుటుంబ సభ్యులకు బుధవారం రూ.57.000 ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో జాదవ్ భోజరం,గట్టుపల్లి శ్రీనివాస్,నవీన్,పరశురాం,రఘు,రమేష్ రెడ్డ,ఈ సారం శ్రీనివాస్,గోపి,వంశీకృష్ణ,వరుణ్,సునీల్ గౌడ్ ,రమాకాంత్,సాయిరెడ్డి,ప్రతాప్ ఉన్నారు.

# బతుకమ్మ, ఫ్యామిలీడే వేడుకల ఏర్పాట్లు

ఇంచార్జ్ జిఎం. రాధాకృష్ణ

**ప్రజాపక్షం/రామగిరి ;** సింగరేణి రామగుండం3 & అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలకు సంబంధించి తగిన ఏర్పాట్లను చేయాలని రామగుండం3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అన్నారు.బుధవారం ఆయన సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో సంబంధిత విభాగాలు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి తగు సలహాలు, సూచనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నాడు సాయంత్రం 6 గంటల నుండి సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకలను నిర్వహించబడునని, ఈ వేడుకల్లో భాగంగా బతుకమ్మ ఆట పాటలు నిర్వహించడం కోసం తగిన ఏర్పాట్లు చేయడంమే కాకుండా ఉత్తమంగా తీర్చిదిద్దిన బతుకమ్మలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు 10 ప్రోత్సాహక బహుమతులు ప్రధానం చేయబడునని అన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాలనీ మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మలతో విచ్చేసి ఈ వేడుకలను జయప్రదం చేయవలసిందిగా కోరారు.ఈ వేడుకల్లో హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వారితోపాటు ఎస్వోటుజిఎం జి.రఘుపతి, పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్,సివిల్ డివైఎస్ఈ ఎన్.రామకృష్ణ, సూపర్వైజర్ యాకూబ్ పాషాలు ఉన్నారు.

# బతుకమ్మ ఘాట్లను పర్యవేక్షించిన జిందం కళా చక్రపాణి



**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల ప్రతినిధి:** పురపాలక సంఘ అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ ఘాట్ల వద్ద పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళా చక్రపాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగనుఘనంగా నిర్వహించుకునేలా పురపాలక సంఘం మానేరు నదీ తీరంలో బతుకమ్మ ఘాట్ వద్ద బతుకమ్మ పండుగ నిర్వహణ కోసం తగిన ఏర్పాట్లు చేయించడం జరుగుతుందని, అంతేకాకుండా విలీన గ్రామాలలో, పట్టణంలోని నెహ్రు నగర్ మొదలగు ప్రాంతాలలో బతుకమ్మ పండుగను కన్నుల పండుగగా నిర్వహించుకునేలా దాదాపు 15లక్షల రూ.ల నిధులను కేటాయించుకుని లైటింగ్ ఏర్పాట్లు, ఆయా ప్రదేశాలలో చదును చేస్తూ గుంతలను పూడుస్తూ తగిన చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫాసహత్ అలీ బేగ్, వైస్ చైర్మన్ మంచి శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులుకల్లూరి రాజు,మల్లిఖార్జున్, పోచవేని ఎల్లయ్య,శ్రీనివాస్, మున్సిపల్ డిఈ పాల్గొన్నారు.

## ఘనంగా కాన్షిరాం వర్ధంతి వేడుకలు



ప్రజాపక్షం/రామడుగు:బహుజన్ సమాజ్ వాదీ పార్టీ వ్యవస్థాపకులు కాన్సీరాం 18వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాల ఆవరణలో బుధవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా కాన్షిరాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా నాయకులు మాట్లాడుతూ బహుజన్ సమాజ్ వాది పార్టీ బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం స్థాపించడం జరిగిందని, జనాభాలో 52 శాతం ఉన్న బిసిలు ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా సాధించుకున్నప్పుడే కాన్షిరాం స్థాపించిన పార్టీకి సముచిత గౌరవం దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కల్లెపల్లి రాజేందర్, మండల నాయకులు బడుగు కిషన్, పర్లపల్లి శ్రీనివాస్, రవి, శ్రీనివాస్, బక్కయ్య, మహిళా నాయకురాలు లక్ష్మి తదితరులున్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్ లు పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్ అన్నారు.నిర్మల్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ నెల 1వ తేదీ నుండి పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని సమ్మె చేపట్టినట్లు తెలిపారు.వారి వేతనాలు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.నిర్మల్ మున్సిపాలిటీలో ఇంటి పన్ను బకాయిలు వసూలు చేస్తున్నామని,కార్మికులకు వేతనాలు అందిస్తామని తెలిపారు.కాంట్రాక్టర్ లకు బిల్లులు చెల్లిస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని,అన్నారు.దసరా పండుగన పురస్కరించుకుని కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని తెలిపారు.

## ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన

ప్రజాపక్షం/గొల్లపలి;ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని హెల్త్ లింక్ వర్కర్ సమీర తెలిపారు. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలంలో గోవిందుపల్లి గ్రామంలో ఐఈసి పద్యపాన సొసైటీ కరీంనగర్ వారి ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సమీర మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎయిడ్స్, టిబి, సుఖ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. వ్యాధుల లక్షణాలు వాటి నివారణ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య నిపుణులను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి రాజ్, కారోబార్, సైండ్ల దామోదర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి



ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీశైలం, రాష్ట్ర కమిటి సభ్యుడు కోంద్ర రాజేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాదయాత్రకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు దాటిన ఉద్యమకారులకు గుర్తింపు లేదని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తమను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి అమరులైన కుటుంబాలకు తగిన గౌరవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఉద్యమకారులందరం పాదయాత్రలను ప్రారంభించనునట్లు తెలిపారు. దీనికి గాను తెలంగాణ ఉద్యమకారులు పార్టీలకు అతీతంగా మమేకమై ఈ పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఉద్యమకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, రానున్న లోకల్ ఎలక్షన్‌లో ఉద్యమకారులకు ప్రత్యేక స్థానం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరులైన 1250 మంది అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం సహాయం చేయాలని పలు డిమాండ్లు చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పెందోర్ దర్ము, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి మోయిన్, నాయకులు రవీందర్, లక్ష్మ ణ్, పాల్గొన్నారు.

## బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన

### - మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి కమీషనర్ ఆకుల వెంకటేష్



ప్రజాపక్షం/సుల్తానాబాద్: తెలంగాణ ఆడపడుచుల ఆరాధ్య దైవం పూల పండగ గురువారం జరగబోయే బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ తో కలిసి పరిశీలించారు. బుధవారం స్థానిక చెరువు కట్ట సమీపాన జరుగుతున్న పనులను పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ బతుకమ్మ పర్వదినం సందర్భంగా జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న చెరువు రోడ్డుకు ఇరువైపులా భారీ కేడ్లను ఏర్పాటు చేశామని విద్యుత్ దీపాల అలంకరణ సీరియల్ బల్బ్స్ తోపాటు కట్టపై శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ చల్లడం తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచామని చెరువులో నిమజ్జనం చేసే ఘాటు వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టామని ఎంత రాత్రి సమయం అయినా ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని వసతులతో ఏర్పాట్లు చేపట్టామని అలాగే స్థానిక పోలీస్ వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటారని త్రాగునీరు తో పాటు ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నామని ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పర్యవేక్షిస్తారని అలాగే చెరువులో బతుకమ్మలు నిమజ్జనం చేపట్టేందుకు మున్సిపల్ సిబ్బంది సైతం అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అలిమొద్దిన్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పల్లెల్లో ప్రశాంత వాతావరణం



ప్రజాపక్షం /సుల్తానాబాద్: గ్రామాల్లో పట్టణాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం వలన మానవ సంబంధాల మధ్య వ్యత్యాసం తగ్గి బంధాలు మరింత బలపడడమే కాక,శాంతి భద్రతలతో పల్లెలన్నీ ప్రశాంతంగా ఉంటాయని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని సుద్దాల గ్రామంలో రామలింగేశ్వర స్వామి ఆలయంలో శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వాహకులు వాలీబాల్ అసోసియేషన్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు జూపల్లి తిరుమల్ రావు, సామాజిక సేవకుడు గుజ్జ విజయ్ రావు ల ఆహ్వానం మేరకు పాలుగొని దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీఐ సుబ్బారెడ్డి ఎస్ఐ శ్రావణ్ కుమార్ లు మాట్లాడుతూ దైవ సంబంధిత కార్యక్రమాలు నిర్వహించిన, లేదా పాల్గొన్న వారి మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు.అంతేకాకుండా భక్తి భావాలు విరజిల్లే గ్రామాలలోశాంతి భద్రతలకు తావుండదనితెలిపారు. అనంతరం సీఐ సుబ్బారెడ్డి ఎస్ఐ శ్రావణ్ కుమార్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

## కాంగ్రెస్ నాయకుల ఆరోపణలు అర్థరహితం



ప్రజాపక్షం/మల్లాపూర్; సిర్పూర్ సొసైటీలో గతంలో సిఈవో చేసిన అవినీతిత అక్రమాలను బయటకు తీయాలని అధికారులను కోరినా పట్టించుకోకపోవడంతో పాలకవర్గ సభ్యులు నిరాహార దీక్షలు చేపడితే, గ్రా మానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అవి అర్థరహితమైనవని సొసైటీ చైర్మన్ బద్దం అంజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సొసైటీ ఆవరణలో చేపట్టిన నిరాహార దీక్ష బుధవారానికి 5వ రోజుకు చేరింది. చైర్మన్ అంజిరెడ్డి మాట్లాడుతూ సంఘానికి అటాచ్‌మెంట్ ఉన్న ఆస్తులను కాపాడాలని జిల్లా కో ఆపరేటివ్ అధికారులు కోరితే పట్టించుకోకపోవడంతో తాము నిరసన చేపట్టామని, పాలకవర్గం సభ్యుడు అవినీతికి పాల్పడినట్లు కాంగ్రెస్ నాయకులు అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. తాము ప్రభుత్వంను అభాసుపాలు చేస్తున్నాడని అనడంలో నిజం లేదని, ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి ఆరోపించడం సరి కాదన్నారు. పాలకవర్గంపై ఆరోపణలు చేయకుండా తాము చేస్తున్న దీక్షకు సహకరించి తమతో కలిసివచ్చి సంఘానికి రైతులకు న్యాయం చేసేలా చూడాలని కోరారు. పాల్గొన్న వారిలో పాలకవర్గం సభ్యులు పెంట రవి,నాయకులుసత్యనారాయణరెడ్డి,నరేష్ రైతులుఉన్నారు.

## ప్రజా సమస్యలను ఎలుగెత్తే వారే జర్నలిస్టులు



ప్రజాపక్షం/దండేపల్లి :ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారదులుగా ఉంటూ ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటేవారు జర్నలిస్టులని తెలంగాణ గిరిజన ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ కార్యాలయాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర గొప్పదని, సమాజంలో ఉన్న సమస్యలను వెలికి తీయడంతో ముందుంటారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మార్కెట్ కమిటి చైర్మన్ దాసరి ప్రేంచందర్, తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపిడిఓ జాగర్లమూడి ప్రసాద్, ఎస్ఐ ఉదయ్ కిరణ్, మాజీ ఎంపిపి గడ్డం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గడ్డం త్రిమూర్తి, కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు అక్కల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్, బిజెపి మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదం షెట్టి మల్లికార్జున్, కొండు జనార్ధన్,పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాల పంపిణీ..



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: బతుకమ్మ,దసరా సందర్భంగా పదిహేను మంది పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు మాజీ ఏఎంసీ చైర్మెన్ కొండ రమేశ్‌గౌడ్ దంపతులు తన ఔదార్యాన్ని చాటుకున్నారు.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన కార్మికులకు మహిళలకు చీరలు,పురుషులకు నూతన వస్రాలు అందించారు.సుమారుగా పదిహేను వేల విలువగల బట్టలను అందించారు.పారిశుద్య కార్మికులు సత్యసాయి సేవ కమిటి,మాజీ బొప్పాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి అద్యక్షులకు కార్మికులు దన్యవాదములు తెలిపారు.కార్యక్రమంలో గొల్లపల్లి గ్రామ పారిశుద్య కార్మికులు వెంట ఉన్నారు.

## పరామర్శ..

ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన మారుపాక రాజు స్వైరోస్‌లో చురుకుగా పని చేశారు.ఆయన ఇటివల కొంతకాలంగా అస్వస్థతగా ఉన్నారని సమాచారం తెలుసుకుని వారి కుటుంభ సభ్యులను కలిసి ధైర్యంగా ఉండాలని మేమంతా అండగా ఉన్నామని ఎలాంటి దిగులు చెందవద్దని చెప్పారు.వారి కుటుంబ స్థితిగతులను తెలుకున్నారు.మండల పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు స్వాగతం పలికారు.అనంతరం తిరిగి వెళ్ళారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు స్వైరోస్ బృందం,సయ్యద్ జుబైర్,నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎఇగా జగదీష్



ప్రజాపక్షం/ముత్తారం: జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ముత్తారం మండల పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఏఈగా వి.జగదీష్ బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఏఈగా విధుల్లోకి చేరెందుకు వచ్చిన జగదీష్ తన చేరిక పత్రాన్ని ఎంపీడీవో సురేష్ కు అందించి వీధుల్లో చేరారు.

## స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతల స్వీకరణ



ప్రజాపక్షం/రామగిరి ;రామగిరి మండలం స్పెషల్ ఆఫీసర్ గా మంథని ఆర్డీవో హనుమా నాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ మండల స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు నిర్వహించిన డిపిఓ వీర బుచ్చయ్య ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశాలతో ధర్మారం మండలం స్పెషల్ ఆఫీసర్ గా నియమించారు. రామగిరి మండల స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన హనుమ నాయక్ కు ఎంపీడీవో శైలజ రాణి తాసిల్దార్ బోర్కరి రామచందర్ రావు, ఎంపీఓ. దేవరకొండ ఉమేష్, ఆర్ఐ. కె.మహేష్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో బతుకమ్మ

**ప్రజాపక్షం/ సిర్పూర్ (టి):**సిర్పూర్ (టి) మండలంలో జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో బుధవారం రోజున ఘనంగా సద్దుల బతుకమ్మ నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి అజయ్ ఉల్లాం మాట్లాడుతూ సద్దుల బతుకమ్మ కోర్టు ప్రాంగణంలో జరుపుకోవడం సంతోషకరమైన విషయమని, ప్రాచీన కాల పద్ధతులను ఆచరిస్తూ తెలంగాన పొద్దున బతుకమ్మ కోర్టు యొక్క సిబ్బందితో కలిసి జరుపుకోవడం సంతోషం వ్యక్తం చేశారు. ప్రతీ ఒక్కరికి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థినిని అభినందించిన ఎంఎల్ఏ

**ప్రజాపక్షం/మోర్తాడ్;**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గంలోనిఏర్గట్లమండలకేంద్రానికిచెందినమాజీ ఎంపిటి సిజక్కని సంధ్య, మధుసూదన్‌ల కుమార్తె శ్రీ వర్షిని వరంగల్‌లోని ప్రతిమ రికవరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కలాశాలలో ఎ ంబీబీఎస్ సీటు సాధించింది. దీంతో శ్రీ వ ర్షిని నిబాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి శా లువా కప్పిఅభినందించారు.భవిష్యతులో మరింత ఉన్నతశిఖరాలకు ఎదగాలని, మ ంచివైద్యురాలిగాపేరుసంపాదించి,పేదప్ర జలకు సేవలందించాలనిఆయన ఆకాంక్షించారు.

## రూ.21 లక్షల కరెన్సీతో అమ్మవారి అలంకరణ..



**ప్రజాపక్షం/దిలావర్పూర్:**మండలకేంద్రంలోని ప్రాచీన ఏకనాథ్ ఆలయంలో నెలకొల్పిన దుర్గామాత అమ్మవారిని నిర్వాహకులు కరెన్సీ నోట్లతో అలంకరించారు.21 ఏళ్లుగా ఆలయంలో దుర్గామాతను నెలకొల్పిన సందర్భంగా దుర్గాదేవిని పూజిస్తూ రూ.21 లక్షల నగదులో సర్వాంగ సుందరంగా అలంకరించారు.అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు విడిసి కమిటీ సభ్యులు,పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన ఐదుగురు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ఆ కష్టానికి ఫలితం దక్కింది.ఎడపల్లి మండలంలో ముగ్గురు యువకులు, ఇద్దరు యువతులు ఇటీవల ప్రకటించిన డీఎస్సీ ఫలితాల్లో ఉద్యోగాలు సాధించారు. అందులో జాన్కంపేట్ గ్రామానికి చెందిన వెంకటయోగి శ్రీకాంత్, ఉప్పు వినోదలకు, మంగల్పాహడ్‌కు చెందిన దెగ్లూర్ వినీల, ఎడపల్లికి చెందిన గోగు రవి కుమార్, బాపునగర్‌కు చెందిన నగునూరి విజయ్ కుమార్‌లు మెరుగైన ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. దీంతో ఆయా గ్రామస్తులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

## ఐసిడిఎస్ సూపర్ వైజర్లకు స్కూటర్ల అందజేత

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:**జిల్లాలోని మహిళలకు మెరుగైన సేవలు అందించేందుకు ఐసిడిఎస్ సూపర్ వైజర్లకు స్కూటర్ల అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి ఐసిడిఎస్ సూపర్వైజర్లకు, సఖి కేంద్రాలకు స్కూటర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని బాధిత మహిళలకు మెరుగైన సేవలు మరింత వేగవంతంగా అందెందుకు మహిళా, శిశు , దివ్యాంగుల సంక్షేమ శాఖ పరిధిలో పని చేస్తున్న 31 మంది ఐసిడిఎస్ సూపర్వైజర్లకు ఒకటి చోప్పున, జిల్లాలో ఉన్న సఖీ కేంద్రానికి 3 , మొత్తం 34 స్కూటర్లను 20 వేల రూపాయల డౌన్ పేమెంట్ కలెక్టరేట్ నిధుల నుంచి చెల్లించి పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ , ఏ.ఓ.శ్రీనివాస్ సి.డి.పి.ఓ. లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దుర్గాదేవిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**ప్రజాపక్షం/బుగ్గారంః**జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో దేవి నవరాత్రుల సందర్భంగా బుధవారం రోజు ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మ ణ్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు చిన్నాపూర్, చందెపల్లి గ్రామాలకు చెందిన పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల గురించి తెలియజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్ లక్ష్మ ణ్ కుమార్ త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తదనంతరం ఉత్సవ కమిటీ లక్ష్మ ణ్ కుమార్‌ను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సుభాష్, ఉపాధ్యాక్షులు నగునూరి నర్సాగౌడ్, మాజీ ఉప సర్పంచ్ బుర్ర రమేష్, కనుకయ్య, గడ్డం నారాయణ, గంగన్న, దుర్గా ప్రసాద్, కొడిమ్యాల రాజన్న, గాదె శంకరయ్య, జంగ శ్రీను, తాడెపు లింగన్న, రెంటం శ్రీధర్, సమీద్, బండారి మహేష్, గ్రామస్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి




**ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి:** పెండింగ్‌లో ఉన్న ల్యాండ్ రెగ్యులేషన్ పథకం కింద ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో సంబందిత అధికారులు, రెవెన్యూ, పంచాయతీ నీటిపారుదల శాఖల సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పథకం కింద వచ్చిన అర్జీలను పరిశీలించి క్షేత్రస్థాయిలో పర్యటించి ఆయా భూముల సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, వచ్చే వారంలో మల్లీ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. అప్పటి వరకు క్షేత్ర పర్యటనలు చేసి ఇంప్రూవ్‌మెంట్ కనబర్చాలన్నీరు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్‌రెడ్డి, బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఇరిగేషన్ సీఈ శ్రీనివాస్, ఆర్డీఓలు రంగనాథ్‌రావు, ప్రభాకర్, డీపీఓ శ్రీనివాస్‌రావు, జిల్లా సంక్షేమాధికారి బావయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



**ప్రజాపక్షం/రామగిరి:**తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ వేడుకలని మంథని ఆర్డీవో మండల స్పెషల్ ఆఫీసర్ హనుమ నాయక్ అన్నారు. బుధవారం రామగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో శైలజ రాణి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వివిధ గ్రామాల మహిళ పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, ఐకెపి సిబ్బంది, తిరొక్క రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో హనుమ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అని పూలను దేవతగా పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ తొమ్మిది రోజులపాటు ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగ గొప్పతనాన్ని రాబోయే తరాలకు కూడా తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బోర్కరి రామ్ చందర్ రావు, ఎంపీఓ దేవరకొండ ఉమేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్. కొప్పుల అనిత, జూనియర్ అసిస్టెంట్ కవిత, షరీఫ్, టి ఏ. సుప్రియ, పంచాయతీ కార్యదర్శులు ప్రేమలత, స్వప్న,అంగన్వాడీ టీచర్ చేతి. రాజ్యలక్ష్మి , సిబ్బంది జ్యోతి, నూతన పాల్గొన్నారు.

## చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన వారిని పట్టుకున్న పోలీసులు

**ప్రజాపక్షం/చెన్నూర్ :** పట్టణ కేంద్రంలో పద్మశాలీ కాలనీలో వృద్ధురాలి మెడలో నుంచి గత ఈనెల 23న చైన్ స్నాచింగ్ పాల్పడ్డ ఇద్దరు నిందితులను బుధవారం పోలీసులు పట్టుకున్నారు. పద్మశాలీ కాలనీకి చెందినటువంటి వృద్ధురాలు రాజు బాయి శివాలయం నుండి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో పద్మశాలీ కాలీ ప్రాంతంలో ఇద్దరు దుండగులు వెంబడించి, ఎవరు లేని ప్రదేశంలో వృద్ధురాలి మెడలో ఉన్న రెండున్నర తులాల గోపి తాడు గుంజుకొని పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ఈనెల 7న ఉదయం 10 గంటల ప్రాంతంలో రాజీవ్ రోడ్డులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులను చూసి ఇద్దరు పారిపోవడం గమనించి, వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద నుండి రాజుబాయికి సంబంధించిన రెండున్నర తులాల గోపితాడు లభ్యమైందని, దొంగతనానికి పాల్పడిన వారిని, పల్సర్ 220 బైక్ టిఎస్ 19సి7143 బైకును అదుపులోకి తీసుకున్నామని పట్టన సిఐ తెలిపారు.పట్టణానికిచెందిననెన్నెలసూర్య, బట్టి గూడెం, జిట్టబోయిన సంతోష్, బట్టిగూడెంలను ఎ1, ఎ2 నిందితులను చెన్నూర్ మెజిస్ట్రేట్ ము ందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కే సును చాకచక్యంగా చేదించిన, పట్టణ సిఐ రవీందర్, ఎస్ఐ శ్వేత, భూమన్న, ఖదీర్ లను పోలీసు ఉన్నత అధికారులు అభినందించారు.

## శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు..



**ప్రజాపక్షం/కుంటాల :**మండలకేంద్రంలోని భజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా దేవి నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం అమ్మవారిని వివిధ రకాల కూరగాయలు,ఫలాలతో శ్రీ రామానుజన్ గురూజీ ఆధ్వర్యంలో అమ్మవారు శాకంబరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వరుస కట్టారు.అలాగే ఛత్రసేన యూత్ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలు ప్రధాన విధులగుండా ఊరేగింపుగా బోనాలను తీసుకవెల్లి స్థానిక గజలమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకంగా నైవేద్యలను సమమర్పించారు.అమ్మవారికి ప్రత్యేకంగా అలంకరిచి,పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు,స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణానికి భూమి పూజ

**ప్రజాపక్షం/ఎడపలి:**ఎడపల్లి మండల గోసంగి సంఘం భవననిర్మాణానికి ఎడపల్లి గోసంగి కుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం భూమి పూజ చేశారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బంజ కామప్ప, మాజీ ఎంపీటీసీ షేక్ జావీద్(బాబా), గోసంగి రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్‌లు పాల్గొని భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా గోసంగి కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంధం రాజేష్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చే సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని స్తానిక నాయకులకు విన్నవించామన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచి ఎల్లయ్య యాదవ్, తాజామాజీ ఉప సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, రాజు, గోసంగి నాయకులు చిత్తరి సాయిలు, సదుల వీరేశం, నీరగొండ రాజేష్, నీరుగొండ శ్రీనివాస్, సదుల రాములు, సదుల గంగాధర్, చిత్తరి చిన్న సాయిలు, నీరుగొండ లక్ష్మ ణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజురలో డిఎస్సీలో మెరిసిన కుసుమాలు..





**ప్రజాపక్షం/లోకేశ్వరం:**మండలంలోని రాజుర గ్రామంలోని ఇటీవల డీఎస్సీ ఫలితాలలో ర్యాంకులు సాధించి గ్యాకపు ముత్యం కుమారుడు తరుణ్ తేజ్ అతి పెదరికంలో పట్టిన డీఎస్సీ ఫలితాలలో తరుణ్ తేజ కు స్కూల్ అసిస్టెంట్ రావడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.తల్లితండ్రి కష్టపడుతూ విద్యా వాలంటిర్ శ్రమిస్తూ తన కొడుకుని చదివిచడం జరిగింది స్కూల్ అసిస్టెంట్ రావడంతో సంతోషానికి అవధులు లేకుండా పోయాయి అలాగే ఇదే గ్రామంలోని లోలం గంగయ్య కూతురు భవిత ఎస్.జ.టి రావడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.వీరి తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ భవితసు చాలా కష్టపడి చదివించడవంతో ఎస్జిటి రావడంతో సంతోషం వ్యక్తం చేశారు.అలాగే గ్రామస్తులు కూడా కష్టపడి శ్రమించి జాబులు సంపాదించినందుకు అభినందనలు తెలియజేశారు.

## అక్క చెల్లికి టీచర్ ఉద్యోగాలు



**ప్రజాపక్షం/నందిపేట్ :**నందిపేట్ మండల కేంద్రానికి చెందిన ఎడ్డిగారి పోశెట్టి కుటుంబంలో ఇద్దరి కూతుళ్లకు ఇటీవలే ప్రభుత్వం నిర్వహించిన డిఎస్‌సి పరీక్షల్లో టీచర్ జాబులు వచ్చాయి. ఎడ్డిగారి ప్రవన, ఎడ్డిగారి ప్రవల్లికలు కలిసి చదువుకొని ఉద్యోగాలు సాదించడంతో గ్రామస్తులు అభినందించారు.

# నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి పంట కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, దీనికి తగ్గట్టుగానే అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు గన్ని బ్యాగులు.. మొదలకు సామాగ్రి అందుబాటులో ఉందో లేదో అక్టోబర్ 16 నాటికి నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. అక్టోబర్ 15 నుంచి 20 వరకు ప్రతి మండలానికి ముందుగా 2 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, పంట దిగుబడుకు ప్రకారం అవసరమైన కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పంట కోతలు జరుగుతున్న నేపథ్యంలో హార్వెస్టర్లతో కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలని లేనిపక్షంలో రవాణా కాంట్రాక్టర్లకు కోత విధించడం జరుగుతుందని , ఈ అంశాన్ని స్పష్టంగా అమలు చేయాలని కలెక్టర్ రవాణా శాఖ అధికారి ఆదేశించారు. అనంతరం జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ* ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, రైతులకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టెంట్, కుర్చీలు వేయాలని అన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రాలపై వచ్చే వ్యతిరేక వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించి, లోపాలు ఏవైనా ఉంటే సవరించుకొని సమాధానం అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, డీఎం మార్కెటింగ్ శ్రీకాంత్ , జిల్లా సహకార అధికారి శ్రీమాల, అగ్రికల్చర్ ఏ.ఓ.లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి ట్రస్టు అధ్యక్షుడిగా పట్వారీ

**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణంలోని మహాలక్ష్మి ట్రస్ట్ గ్రామ అభివృద్ధి కమిటీ కోసం బుధవారం ఎన్నికలు నిర్వహించారు. కమిటీ ఎన్నికలలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ అధ్యక్షులు గంగాధర్ రావు పట్వారీ గ్రామ అభివృద్ధి కమిటీ మహాలక్ష్మి ట్రస్ట్ అధ్యక్షులుగా గెలుపొందారు. గ్రామ అభివృద్ధి మహాలక్ష్మి ట్రస్టు కమిటీ కోసం జరిగిన ఎన్నికలకు ఎన్నికల నిర్వహకులుగా లోల శంకర్ న్యాయవాది పోశెట్టి సాయిలు అజయ్ కుమార్ లు వ్యవహరించారు. మహాలక్ష్మి కళ్యాణ మండపంలో జరిగిన ఎన్నికలలో తన స మీప ప్రత్యర్థి మాజీ కౌన్సిలర్ రుద్ర సత్యనారాయణపై ఆరు ఓట్ల మెజార్టీతో గంగాధర్ రావు పట్వారీ గెలుపును కైవసం చేసుకున్నారు.గంగాధర్ పట్వారీని అధ్యక్షలు గా, ఉపాధ్యక్షులుగాసూరలింగం,ఉద్మీర్ సాయిలు గెలుపొందారు.ప్రదానకార్యదర్శిగా బీర్కూర్ శంకర్ గెలిచారు. స ంయుక్త కార్యదర్శిగా వీరాపురం చిన్న పో శెట్టి, కోశాధికారిగా శ్రీను గెలుపొందగా, మరో ఎనిమిది మంది సభ్యులు ఎన్నికల్లో గెలిచారు.

## విక్రయించిన భూమికి పట్టా చేయని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

సిపికి ఫిర్యాదు చేసిన హిమ్మత్‌నగర్ వాసి మ్యాక రమేష్



**ప్రజాపక్షం/వీణవంక:**మండలంలోని రెడ్డిపలి శివారులోని 7 ఎకరాల 25 గుంటల వ్యవసాయ భూమిని ఆన్‌రెడ్డి ప్రకాశ్‌రెడ్డి, ఆన్‌రెడ్డి అరుణల వద్ద నుంచి 2019 జనవరి 11ను రూ.40 లక్షలతో కొనుగోలు చేయగా సాగు చేసుకుంటున్న తరుణంలో తక్కువ ధరకు అమ్మామని గతంలో పనిచేసిన వీణవంక ఎస్సై శేఖర్‌రెడ్డితో కుమ్మక్కై తనను భయభ్రాంతులకు గురిచేసి అదనంగా రూ.28 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేయగా మొత్తం రూ.90 లక్షలు చెల్లించానని కరీంనగర్ జిల్లా వీణవంక మండలం హిమ్మత్‌నగర్ గ్రామానికి చెందిన మ్యాక రమేష్ వాపోయారు. అయినప్పటికీ కేవలం 5 ఎకరాల 32 గుంటలు మాత్రమే పట్టా చేయడం జరిగిందని, పూర్తి డబ్బులు ముట్టిన తర్వాత అప్పటి కరీంనగర్ సిపి సత్యనారాయణ గతంలో పనిచేసిన జమ్మికుంట రూరల్ సిఐ సురేష్ కుమార్, గతంలో పనిచేసిన వీణవంక ఎస్సై శేఖర్‌రెడ్డిలు ప్లాన్ ప్రకారం మూడు ఎకరాల పత్తిని ధ్వంసం చేసి రెండు మోటార్లను బావిలో వేసి ఫీజులను తీసేసి నారుమడికి గడ్డి మందు కొట్టించడం జరిగిందన్నారు. తనపై తప్పుడు కేసులు బనాయించి, వారిపై నామమాత్రంగా కేసులు వేసి తనను ఆర్థికంగా, మానసికంగా వేదించడమే కాకుండా మిగతా 1.27 ఎకరాల భూమిని పట్టా చేయకుండా చంపుతామని బెదిరిస్తున్నారన్నారు. ఈ మేరకు బాధితుడు మ్యాక రమేష్ కరీంనగర్ సిపి అభిషేక్ మొహంతికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సిపి సూచన మేరకు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జిని కలవడం జరిగిందని, తనపై తప్పుడు అక్రమ కేసులు బనాయించిన అధికారులపై పోలీసు అధికారులపై విచారణ జరిపి చట్టరీత్యా చర్యలు తీసుకుని భూమి కొనుగోలు జరిపిన వ్యక్తులపై సమగ్ర విచారణ జరిపి తన కుటుంబానికి న్యాయం చేయాలని వేడుకున్నారు.

## అమ్మ దయ ఉంటేనే ప్రతీ పనిలో విజయం

వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జూపల్లి తిరుమల్ రావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సకల కార్యాలలో విజయం సిద్ధించాలంటే ఆ జగన్మాత దయ తప్పక ఉండాలని వాలీబాల్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు అన్నారు. దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సుద్దాల గ్రామంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలనుఘనంగా నిర్వహిస్తున్నారు. విగ్రహ దాత తిరుమల్ రావు ఆధ్వర్యంలో ఏడవ రోజు అమ్మవారు సరస్వతి మాత రూపంలో దర్శనం ఇవ్వగా వేద పండితులచే 50 మంది పిల్లలకు పైగా అక్షరాభ్యాసం, గ్రామానికి చెందిన మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తిరుమల్ రావు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పిల్లలకు విద్య బుద్ధి సిద్ధించి వారికి బంగారు భవిష్యత్తు అందించాలని ఉద్దేశంతో ఏడవ రోజు సరస్వతి మాత దర్శనమిస్తున్నా అమ్మవారి సమక్షంలో పిల్లలకు అక్షరాభ్యాసం, మహిళలకు అమ్మవారి సంపూర్ణ కటాక్షం లభించాలని వేద పండితులచే కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో సమాజిక సేవకులు గుజ్జ విజయరావు, మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, కడారి అశోక్ రావు, కాసర్ల అనంతరెడ్డి,శ్రీధర్‌రావు,రమణారావు ,గుజ్జర వీందర్రావు ,కన ్నర మేష్‌లతోపాటుమహిళలు,గ్రామస్తులు అధికసం ఖ్యలో పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతీ దేవి అలంకారంలో దుర్గాదేవి



**ప్రజాపక్షం/ముత్తారం:** శ్రీ దుర్గాదేవి అమ్మవార్ల నవరాత్రులలో భాగంగా ఏడో రోజు భక్తులకు జ్ఞాన సరస్వతీ దేవి అలంకారంలో దుర్గాదేవి అమ్మవార్లు భక్తులకు దర్శనం ఇచ్చారు. ముత్తారం మండలం లోనిముత్తారం,అడవి శ్రీరాంపూర్,ఖమ్మం పల్లి, కేసనపల్లి, గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో కొలువైన శ్రీ దుర్గాదేవి అమ్మవార్ల నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.కాగా కేషనపల్లి గ్రామంలో దుర్గాదేవి అమ్మవార్ల శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుగుతున్నాయి. మాజీ సర్పంచ్,సర్పంచ్ ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు నూనె కుమార్,తోపాటుమాజీ ఉప సర్పంచ్ తాత స్వప్న బాలు అమ్మవార్లకి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరంఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తురు పాల్గొన్నారు.

## కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర

కాసుల బాల్‌రాజ్, ఆగ్రో ఛైర్మన్



**ప్రజాపక్షం/కోటగిరి:**ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని రాష్ట్ర ఇండస్ట్రియల్ ఆగ్రో ఛైర్మన్ కాసుల బాల్‌రాజ్ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండలం హెగ్డోల్లి గ్రామంలో సోయా కొనుగోలు కేంద్రాన్ని కాసుల బాల్‌రాజ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఉమ్మడి మండలాల్లో సోయా పంట పండించిన రైతులు కొనుగోలు కేంద్రంలోనే తమ పంటను విక్రయించాలన్నారు. కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, మద్దతు ధరను పొందాలని సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కర్యాక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు శంకర్ పటేల్ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తిరుగుతూ చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/ముత్తారం :** ఇంటింటికి తిరుగుతూ సీఎంఆర్‌ఎఫ్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందించారు.మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంత్రి వ్యక్తిగత సహాయకుడు ఆకుల చంద్రశేఖర్ అందించారు.ముత్తారం మండలంలోని ఓడేడు, అడవి శ్రీరాంపూర్, కేసనపల్లి, ఖమ్మం పల్లి ముత్తారం గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లోని లబ్ధిదారులకు మంత్రి వ్యక్తిగత సహాయకుడు చంద్రశేఖర్ స్వయంగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి 41 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేయడంతో లబ్ధిదారులుసంతోషంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## బతుకమ్మ సంబరాలలో మున్సిపల్ చైర్మన్

**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు గౌరమ్మ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖానాపూర్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించాలని అక్క చెల్లెలు అందరూ బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారని అన్నరు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ సరిత,మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్,పెంబి మండల అధ్యక్షుడు సప్నిల్ రెడ్డి,ఎంపీ ఓ రత్నాకర్ రావు,నాయకులులక్ష్మీ పతిగౌడ్,అంగన్వాడీసిబ్బంది,పాల్గొన్నారు.

## రైతులు వ్యతిరేకిస్తున్నా నిర్మాణం చేపట్టడం వెనుక అంతర్యం ఏంటి ..!

**ప్రజాపక్షం/దిలావర్పూర్:**పచ్చని పంటలు పండే పొలాలలో నిర్మాణం చేపడుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీని రైతులు వ్యతిరేకిస్తున్నా నిర్మాణం చేపట్టడంతో అంతర్యమేంటో చెప్పాలని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ రామకిషన్ రెడ్డి అన్నారు.బుధవారం రోజున దిలావర్పూర్ మండల కేంద్రంలో రైతుల చేపట్టిన రిలే నిరాహారదీక్షకు ఆయన సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీ అడ్డుకొని తీరుతమని,రైతులకు ఎప్పుడు తమ వంతు సహకారం ఉంటుందని అన్నారు.దిలావర్పూర్,గుండంపల్లి గ్రామాల మధ్య వ్యవసాయ భూముల్లో నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీని తరలించాలని పేర్కొన్నారు.79 రోజులుగా నిరసన చేస్తున్న ప్రభుత్వానికి కనిపించకపోవడం సిగ్గుచేటని అన్నారు.ఈ దీక్షలో జెడ్పి కౌఆప్షన్ సభ్యులు డాక్టర్ సుభాష్ రావు,మాజీ ఎంపీపీ చిన్నారెడ్డి,సుధన్,ఆశోక్,టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణను త్వరగా అమలు చేయాలి

**ప్రజాపక్షం/ నస్పూర్ :** ఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్‌సి వర్గీకరణ త్వరగా అమలు చేయాలని ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జి కల్వల శరత్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఎస్‌సి వర్గీకరణ మీద ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందరి కంటే ముందే అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లి సాక్షిగా చెప్పారని గుర్తు చేశారు. మాదిగలకు తీయని మాటలు చెబుతూనే ఎస్‌సి వర్గీకరణ చేస్తామని నమ్మబలుకుతూ డిఎస్‌సి ఫలితాలను విడుదల చేయడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఎస్‌సి వర్గీకరణ చేయకుండా ఎలాంటి ఉద్యోగ నియామకాలు చేయొద్దని డిమాండ్ చేశారు. అదే విధంగా ఎస్‌సి వర్గీకరణను త్వరగా అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వానికి ఎంఆర్‌పిఎస్ మంచిర్యాల జిల్లా పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జలంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు మంతెన మల్లేష్, నాయకులు బానయ్య, మల్లేష్, శంకర్ వర్మ, స్వామి, మల్లేష్, రమేష్, సతీష్, జి. సతీష్ పాల్గొన్నారు.

## చేగువేరా వర్ధంతి

**ప్రజాపక్షం/ఎండపల్లి :** మండలంలోని గుల్లకోట లో చేగువేర యూత్‌ఆధ్వర్యంలో చేగువేర వర్ధంతి సందర్భంగా కొవ్వొత్తులతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నెలకొని ఉన్న అసమానతలు తొలగి పోవాలని సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిస్తూ తన విప్లవ మేధస్సుతో తొక్కిపెట్టిన విప్లవజ్యోతి చెగువేరా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వనం నవీన్, రాజు, అంజి, అభిలాష్, ఆదర్శ్, అరవింద్,ప్రవీణ్‌తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత మంటపాల వద్ద యజ్ఞ, హోమాలు



**ప్రజాపక్షం/ఎడపల్లి:**దుర్గామాత మండపాల వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఏడవ రోజు దుర్గామాత, కాలిక మాత, సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం మండల కేంద్రంతో పాటు జాన్కంపేట్, మంగల్పాహాడ్, దుబ్బతండా, ఏఆర్పీ క్యాంప్, ఠాణాకలాన్ తదితర గ్రామాల్లో దుర్గమాత మండపాల వద్ద వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించిన మహిలలు మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, స్తానిక నాయకులు, వందేమాతరం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ బరువు ఉన్న పిల్లలపై శ్రద్ధ పెట్టాలి



**ప్రజాపక్షం/ఎడపల్లి:**తక్కువ బరువు ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలని మెడికల్ ఆఫీసర్ సాయిస్త పిర్దొస్ సూచించారు. బుధవారం ఎడపల్లి మండలం బాపునగర్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మెడికల్ స్క్రీన్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు, మహిళలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించామన్నారు. పోషకాహారం వల్ల కలిగే లాభాలు, పోషకాహారం లేక కలిగే అనార్థాలను మహిళలకు వివరించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మావతి, అంగన్‌వాడీ టీచర్ లలిత, ఆశ కార్యకర్త రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

### గౌరీమాతకు పూజలు నిర్వహించిన కలెక్టర్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**బతుకమ్మ పండగను పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్‌కుమార్ ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్దంగా పూజలు చేశారు. అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ పూల పండగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఈ ఉత్సవాల్లో డీఆర్‌డీఓ సాయగౌడ్, టీజీఓల సంఘం అధ్యక్షులు అలుక కిషన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమన్‌రెడ్డి, కలెక్టరేట్ ఏఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు ఇక లేనట్లేనా...?



**ప్రజాపక్షం/నందిపేట్ :**మహిళలకు ప్రతి సంవత్సరం మాదిరిగా బతుకమ్మ పండుగకు చీరలు ఈ సంవత్సరం కూడా ఇస్తుందని అందరు అనుకున్నారు. కానీ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం వీటి గురించి మాట్లాడడం లేదు. చీరల బదులు మహిళలకు డబ్బులు ఇవ్వాలని ఆలోచనలో ఉన్నట్టు ప్రభుత్వం చెప్పింది. గతంలో ఇచ్చిన చీరలు నాణ్యత లేవని, దుర్వినియోగం అవుతున్నాయని వీటికి బదులుగా ప్రతి మహిళకు రూ. 500 బ్యాంకు ఖాతాలో వేస్తామని చెప్పింది. రేసన్ కార్డు, స్వయం సహాయక మహిళ సంఘ సభ్యురాలు ఉన్న దానిని ప్రామాణికంగా తీసుకొని డబ్బులు ఇస్తామని చెప్పి పట్టించుకోవడం లేదు. కనీసం డబ్బులు ఇస్తే మహిళలకు నచ్చిన చీర కొనుకుంటారని అనుకున్న ఏదీ జరగలేదు. గత పది సంవత్సరాలుగా అప్పటి ప్రభుత్వం చీరలు పంపిణీ చేసింది. మరో రెండు రోజులలో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. మహిళలు ఆశలు వదులుకున్నారు.

## ఉపాధ్యాయ నియామకాలపై టిఆర్‌టిఎఫ్ హర్షం



**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 11062 పోస్టులతో మెగా డిఎస్సీ నిర్వహించి అతి తక్కువ సమయంలో ఫలితాల ప్రకటనతోపాటు బుధవారం ముఖ్యమంత్రి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నాయకులు ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి ప్రథమ ప్రాధాన్యత విద్య, ఆ తదుపరి వైద్యం మాత్రమేనని మాతో పలుమార్లు చెప్పారని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని, ప్రభుత్వం అందుకు గట్టి చర్యలు తీసుకుంటుందని, దీనికై ఉపాధ్యాయుల సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, రాష్ట్ర మెంబర్షిప్ కమిటీ కన్వీనర్ సుంకిశేల ప్రభాకర్ రావు, జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తుంగూరి సురేష్, గుర్రం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బొల్లె చిన్నయ్య, సీనియర్ నాయకులు దాసరి భీమయ్య, సాదు శ్రీకాంత్, చెరుకు రాజన్న, లక్ష్మి నర్సయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## డయల్ 100కాల్స్‌కి తక్షణమే స్పందించాలి



**ప్రజాపక్షం / బుగ్గారం :** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం రోజున ఆకస్మికంగా బుగ్గారం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు. వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూకోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నారని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకుని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తు దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రో కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో దసరా పండుగను ప్రశాంతంగా ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు కావాల్సిన భద్రత పరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎస్పీ వెంట సిఐ రామ్ నర్సింహరెడ్డి, ఎస్సై శ్రీధర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన సతీష్ (36) గత కొన్ని నెలలుగా తీవ్రమైన కడుపు నొప్పితో భరించలేక పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మృతుడి తల్లి లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం కోట సతీష్ గత కొన్ని నెలలుగా కడుపునొప్పితో బాధపడుతూ ఉండేవాడనికడుపు నొప్పి భరించలేకనే ఈనెల 8వ తేదీన ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడని ఈ సంఘటన గమనించిన కుటుంబసభ్యులు వెంటనే సతీష్ ని అక్కడి నుంచి గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రికి చేర్పించగా ప్రథమ చికిత్స అందించిన అనంతరం డాక్టర్ల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ సతీష్ బుధవారం మృతి చెందినట్లు మృతుడి తల్లి కోట లక్ష్మి తెలిపారు. కాగా ముత్తారం పోలీస్ స్టేషన్ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ పేర్కొన్నారు.

## మాదిగల నిరసన

**ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి:**ఎస్సీ వర్గీకరణ చేపట్టక ముందే డీఎస్సీ పోస్టులు భర్తీ చేయడం పట్ల కామారెడ్డి జిల్లాకేంద్రంలో మాదిగలు బుధవారం నిరసన తెలిపారు. డీఎస్సీలో మాదిగ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని జిల్లాకేంద్రంలోని రైల్వే కమాన్ అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండానే డీఎస్సీ ఫలితాలు ప్రకటించడం పట్ల ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సత్తిగాని లక్ష్మి, రాష్ట్ర మాజీ కార్యదర్శి వెంకటరమణ, మాచారెడ్డి మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ కొరకు గత 30 సం.లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పోరాటం చేశారని, ఆయన పోరాటం ద్వారానే సుప్రీం కోర్టు ఎస్సీ వర్గం చేయాలని చెప్పిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కంతి పద్మారావు, బాన్సువాడ అధ్యక్షులు బాల్‌రాజు, రామారెడ్డి మహిళ అధ్యక్షురాలు లావణ్య, సురేష్, కాశీరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ నిరసనకు తరలిన నాయకులు

**ప్రజాపక్షం /ఎండపల్లి :** తెలంగాణ వ్యాప్తంగా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ లేకుండానే 11వేల టీచర్ పోస్టుల భర్తీ చేస్తుందని, దీన్ని నిరసిస్తూ అన్ని జిల్లా కేంద్రాల్లో అంబేద్కర్ విగ్రహాల నుండి కలెక్టరేట్ల వరకు ర్యాలీ నిర్వహించి దర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చిన నేఫథ్యంలో కలెక్టర్లకు తమ వినతి పత్రాలుఅందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వెల్గటూర్ మండలం చెన్న కుమార స్వామి, అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్, జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, ధర్మపురి ఇంచార్జీ చిర్ర లక్ష్మ ణ్, మామిడిపల్లి సంతోష్, బెజ్జంకి సతీష్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు దుమాల గంగారాం పాల్గొన్నారు

## పంచాయతీ రాజ్ శాఖ అధికారుల విస్తృత పర్యటన




**ప్రజాపక్షం/ఖానాపూర్ రూరల్ :**నిర్మల్ పంచాయతీ రాజ్ అధికారులకు అదేశనుసారం ఖానాపూర్,కడెం,పెంబి,మండలలకు సంబంధించిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పి.శ్రీనివాస్ డిపిఓ,ఖానాపూర్ మండలంలోని సత్తనపెల్లి గ్రామంలో గల రైతు వేదిక వద్ద జరిగిన పచ్చదానం పరిశుభ్రత అవగాహనా నిర్వహించారు.అలాగే పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు.తన మాట్లాడుతూ హౌస్ టాక్సీ రికార్డ్ మెంటనేస్,గృహాలు కట్టే వారు పర్మిషన్సతో కట్టుకోవాలి,గ్రామపంచాయతీకి సంబంధించిన 35 రకాల రికార్డులు చూపించాలని ఇంటి పన్ను ప్రతి వారం 20 శాతం బకాయి వాసులు చేయాలని అన్నారు.దుకాణ దారులు పాన్ ,సెల్ టవర్స్ బకాయి లు వసులు చేయాలి అలాగే రినివల్ కూడా చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీవోలు రత్నాకర్ రావు, టి.రమేష్ రెడ్డి,ఎంపివో,గ్రామ పంచాయతీ కార్యదర్శిలు,కారోబారులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు రాష్ట్ర పదవులకు ఎడపల్లి ఉపాధ్యాయులు

**ప్రజాపక్షం/ఎడపల్లి:**ప్రొగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ టీఎస్(పీఆర్టీయూ టీఎస్) రాష్ట్ర నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి సమాక్షంలో కొత్త అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ మేరకు రాష్ట్ర స్థాయి పదవులకు ఎడపల్లి మండలానికి చెందిన ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా కుర్నాపల్లి హై స్కూల్లో పని చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి, జాన్కంపేట్ హై స్కూల్లో పని చేస్తున్న సాధిక్, ఎడపల్లి ఉర్దూ మీడియంలో పని చేస్తున్నర ఫరీదర్‌లు ఎంపిక కాగా, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ప్రదీప్ , రామారావు, నీలా కుమారీలు ఎంపికయ్యారు. అలాగే రాష్ట్ర కార్యదర్శిగా ఎడపల్లి ఎంపీపీఎస్ ఉపాద్యాయుడు శ్రీధర్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పదవులకు ఎంపికైన వారికి ఎడపల్లి పీఆర్టీయూ సంఘం నాయకులు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## తుపాకీతో ఫోటో దిగాడని వ్యక్తి అరెస్టు.. రిమాండ్

**ప్రజాపక్షం/ఇల్లంతకుంట:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామానికి చెందిన అక్కేం హరికృష్ణ అనే వ్యక్తి తన జేబులో పౌచ్ తో పాటు తుపాకీ చేతిలో పట్టుకొని సోషల్ మీడియాలో ఫోటో పోస్ట్ చేయడంతో ఇల్లంతకుంట సీసీటీఎన్ఎస్ కానిస్టేబుల్ నిరంతర నిఘాతో వెతకగా అట్టి తుపాకీతో ఉన్న ఫోటో సోషల్ మీడియాలో కనిపించడంతో అతనిని పట్టుకొని కేసు నమోదు చేసుకుని, రిమాండ్ కు తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించి ఎవరైనా ఆయుధాలు కలిగి ఉంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఇల్లంతకుంట పోలీసులుతెలిపారు.

## కాపు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్‌గా కొమురయ్య

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ గా కూరగాయల కొమురయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సత్రంలో బుధవారం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వేములవాడ పట్టణానికి చెందిన కూరగాయల కొమరయ్యకు జిల్లా మునూరుకాపు వర్కింగ్ ప్రెసిడెంట్ నియమిస్తూ ప్రకటించారు నియామక పత్రాన్ని కూరగాయల కొమరయ్యకు అందించారు. ఈ సందర్భంగా కొమురయ్య మాట్లాడుతూ వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. మున్నూరు కాపు అభ్యున్నతికి తోడ్పడుతానని, ముకాస బాంధవుల సంక్షేమానికి కృషి చేస్తానని అందరితో కలిసి ముందుకు వెళతారని పేర్కొన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన కొమురయ్యకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు

## సమావేశానికి బయలుదేరిన డిఎస్సి అభ్యర్థులు

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** హైదరాబాదులో ఎల్ బి స్టేడియంలో బుధవారం రోజున జరుగనున్న ముఖ్యమంత్రి సమావేశానికి జగిత్యాల జిల్లాలో నూతనంగా ఎన్నికైన 269 మంది అభ్యర్థులను డి.ఎస్.సి నియామక పత్రాలు సమావేశానికి బయలుదేరిన బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు. జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు మాట్లాడుతూ డి.ఎస్.సి 2024 అభ్యర్థులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లలను తీసుకునేందుకు 7 ఆర్టీసీ బస్సులను జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి జెండా ఊపి ప్రారంభించడం జరిగిందని ఒక్కొక్క బస్ లో విద్యాశాఖ నుండి ఇద్దరు మండల విద్యాధికారులు ఒక లైసన్ అధికారులు ఒక పోలీసు మరియు వైద్య శాఖ నుండి ఒక అధికారిని వారి వెంట పంపించడం జరిగింది తెలిపారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఎఓ, డి.డబ్లు.ఓ అధికారులు నరేష్, బిసి, ఎస్సీ అధికారులు సాయి బాబా, రాజు కుమార్ మైనార్టీ అధికారి చిత్రు, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు తరలిన డిఎస్సికి ఎంపికైన అభ్యర్థులు

### జెండా ఊపి బస్సులు ప్రారంభించిన అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్

### మూడు వాహనాల్లో తరలిన 130 మంది

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన డిఎస్సీ ఫలితాలను విడుదల చేసి, ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లో నియామక పత్రాలు అందజేయనుండగా, జిల్లా నుండి తరలివెళ్లారు. మూడు బస్సుల్లో 130 మంది తరలివెళ్లే వాహనాలను అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఎంపికైనా వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్కూల్ అసిస్టెంట్, ఎస్‌జిటి, భాషా పండితులు, పిఈటి, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు మొత్తం కలిసి దాదాపు 130 మంది అర్హత సాధించారని వెల్లడించారు. వీరందరికి హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్నారని వెల్లడించారు. మూడు వాహనాలకు ఆరోగ్య, పోలీస్ సిబ్బందిని కేటాయించారు. అలాగే ఒక్కో బస్సుకు ఎంఈవోలను లైజెన్ ఆఫీసర్‌గా నియమించి, వారిని పంపించారు. వీరి వెంట జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ తదితరులు ఉన్నారు.



# అన్యాయం చేశారంటూ కలెక్టరేట్ ఎదుట నిరసన

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** ఎస్సీ వర్గీకరణ అమలు కాకుండానే డీఎస్సీ ఫలితాలు ప్రకటించట ంతో మాదిగ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఎంఆర్‌పి ఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట బుధవారం నల్లజెండాతో నిరసన తెలిపారు. అంతకుముందు గౌతంనగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి అక్కడి నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు తరలివచ్చారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సరికెల పోశెట్టి మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్ధాలుగా రాజీ లేని పోరాటం చేస్తున్నామని, సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చారిత్రాత్మక తీర్పును ఇచ్చిందన్నారు. ఈ తీర్పులో 30 ఏళ్ల పోరాటానికి న్యాయమైన పరిష్కారం లభించిందన్నారు.

సుప్రీం తీర్పు వచ్చిన అరగంటలోనే అసెంబ్లీలో సిఎం రేవంత్‌రెడ్డి స్పందిస్తూ సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామని, దేశంలో వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రం తెలంగాణనే అవుతుందని ప్రకటించారని గుర్తు చేశారు. రెండు నెలలు గడుస్తున్నా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకరాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాటలను మరిచిపోయిన సిఎం రేవంత్‌రెడ్డి డీఎస్సీ ద్వారా 11062 ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలు ఘోరమైన అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు పూర్తిగా నిలిపివేయాలని కోరారు. నిరసనలో జిల్లా నాయకులు మైలరాం బాలు, యమున, సత్తెక్క, సావిత్రి పాల్గొన్నారు.

# పెరటి కోళ్ల పెంపకంతో మహిళలకు ఆర్థిక చేయూత

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** పెరటి కోళ్ల పెంపకంతో మహిళలకు ఆర్థిక చేయూత లభిస్తుందని ఎంపిడివో చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్ గ్రామానికి చెందిన శ్రీ యోగేశ్వర గ్రామ సంఘ సభ్యురాలు కాంపెల్లి జలజకు మంజూరైన ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా పెరటి కోళ్ల పెంపకానికి సంబంధించిన మదర్ యూనిట్‌ను బుధవారం ఎంపిడివో చంద్రశేఖర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజుతో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెరటికోళ్ల యూనిట్‌ను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శంకర్, మండల సమైక్య అధ్యక్షురాలు సునీత, కమ్యూనిటీ కో ఆర్డినేటర్లు సురేఖ, సాయేందర్,రాజశ్రీ,గ్రామ సంఘాల అధ్యక్షరాళ్లు, గ్రామ సంఘఅసిస్టెంట్లు పాల్గొన్నారు.



# యువత క్రీడల వైపు మొగ్గు చూపాలి

**ప్రజాపక్షం/కోనరావుపేట:** యువత మత్తు పదార్థాలు వీడి క్రీడల వైపు మొగ్గు చూపాలని, దేశ భవిష్యత్తు నిర్మాణానికి నేటి యువత కారణమని అలాంటి యువత శారీరకంగా మానసికంగా ధృడంగా ఉండాలంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా సుద్దాల గ్రామంలోని క్రీడాకరులను ప్రోత్సహిస్తూ బాదవేని కనక సిద్దారాం, మాజీ వైస్ ఎంపిపి కచ్చకాయల ఎల్లయ్య చేతుల మీదుగా క్రీడాకారులకు వాలీబాల్ కిట్టును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో క్రీడల పట్ల ఆసక్తి ఎక్కువ ఉంటుందని, తరాల నుండి క్రీడల్లో రాణిస్తూ అనేక పోటీల్లో విజయం సాధించి గ్రామానికి మంచి పేరు తెచ్చిన క్రీడాకారులు చాలా మంది ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత కూడా క్రీడల పట్ల ఆసక్తి చూపి అనేక పోటీల్లో పాల్గొని మంచి విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అలాగే క్రీడల వల్ల మానసిక, శారీరక ధృఢత్వం కలిగి అన్ని రంగాల్లో మంచి సృజనాత్మకత ప్రదర్శిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో దొబ్బల సంజీవ్, బొడ్డు రమేష్, పల్లి బుచ్చిరాములు, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్ కుమార్, నీరటి రవి, వెంకటేష్, ఎరవెల్లి ప్రసాద్ తదితరులు ఉన్నారు.



## ఇడబ్లుఎస్‌పై రౌండ్‌టేబుల్ సమావేశం

**ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి:** ఈడబ్లుఎస్ ర ఇజర్వేషన్ అమలు తీరుపై రౌండ్ టేండ్ సమావేశం కామారెడ్డి జిల్లాకేంద్రంలో బుధవారం నిర్వహించారు. భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విఠల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎకనామికల్ వీకర్ సెక్షన్ రిజర్వేషన్లు అగ్రవర్ణ పేదలకు మాత్రమే అమలు చేయాలి కాని 6 శాతం ఉన్న అగ్రవర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్లు ఎలా అమలు చేస్తున్నారని మండి పడ్డారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు, బామ్‌సేఫ్ రాష్ట్ర కార్యదర్శి దుబాయి నరేంధర్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయసంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగలి వెంకటి, బహుజన ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్ది రాములు, జేఏసి కన్వీనర్ జగన్నాథం పాల్గొన్నారు.

# సీతక్క చొరవతో సమ్మె విరమణ

### మంత్రి సీతక్కతో చరవాణిలో మాట్లాడిన ఎస్పీ జానకి షర్మిల..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ గత తొమ్మిది రోజులుగా కార్మికులు సమ్మె చేపట్టారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సెలవులో ఉండడతో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క సూచనతో పారిశుద్ధ్య కార్మికులు ఎస్పీ జానకి షర్మిల ని కలుసుకున్నారు.దీంతో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క తో ఎస్పీ చరవాణిలో మాట్లాడారు.పారిశుద్ధ్య కార్మికులు చేపడుతున్న సమ్మె విషయాన్ని మంత్రి నెలరోజుల్లో వేతనం చెల్లించేందుకు హామీ ఇచ్చారు.మిగతా పెండింగ్ వేతనాలు త్వరలోనే చెల్లిస్తామని వారికి భరోసా కల్పించారు.దీంతో మున్సిపల్ పరిశుద్ధ్య కార్మికులు సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించారు.వెంటనే స్పందించి మంత్రి సీతక్క తో మాట్లాడి వేతనాలు చెల్లించేందుకు కృషి చేసిన ఎస్పీ జానకి పారిశుద్ధ్య కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్న ప్రసాద కార్యక్రమాల్లో జువ్వాడి

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు మండలంలోని వర్షకొండ గ్రామంలోని ఆయా మండపాలలో బుధవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రసీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాలలోని దుర్గాదేవి కమిటీ సభ్యులు నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు పాలకవర్గ సభ్యులతో కలిసి జువ్వాడి కృష్ణారావును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుదిగాం గంగాధర్, నాయకులు కాసా సంజీవ్, బండి రాజేష్, ఇట్టేడి శ్రీనివాస్‌రెడ్డి, మేడికొండ రమేష్, గూడ రాజు, జెసిబి శంకర్, ద్యావతి విజయ్, గడ్డం శంకర్ రెడ్డి,రాగుల గణేష్, తీపిరి అశోక్, గుమ్మల రమేష్, కట్ట మనోజ్, రామనుజం, వాల్గోట్ నరేష్, పురుషోత్తం, నల్ల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ కళాకారుల కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** తెలంగాణ ఉద్యమ కళాకారుల రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గం ఎన్నిక బుధవారం జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర కళాకారుల కన్వీనర్ యెల్ల పోశెట్టి అధ్యక్షతన నిర్వహించారు, సమావేశానికి ముఖ్య అతిథులుగా సంస్థ న్యాయ సలహాదారు నేరెళ్ల తిరుమల గౌడ్, గౌరవ అధ్యక్షులు బొజ్జ కనకయ్య, బొడ్డు రాములు, కళా సంస్థల సమైక్య జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ 50 మంది కళాకారులు పాల్గొన్నారు. గౌరవ అధ్యక్షులుగా బొజ్జ కనకయ్య, బొడ్డు రాములు న్యాయ సలహాదారులు తిరుమల్ గౌడ్, అధ్యక్షులుగా వారాల దేవయ్య, ఉపాధ్యక్షుడిగా బొడ్డు నారాయణ, బుర్రి శంకరయ్య, ఆడెపు చందు, నాయని సత్తిరెడ్డి, తాటికొండ లత, ప్రధాన కార్యదర్శిగా మానువాడ లక్ష్మీ నారాయణ, సంయుక్త కార్యదర్శి గుమ్మడి రాజేశం గౌడ్, సాంస్కృతిక కార్యదర్శి దొంగరి లక్ష్మీ రాజం, కోశాధికారి చిలుముల రమేష్ చారి, కార్యవర్గ సభ్యులు మామిండ్ల సత్తయ్య ఎన్నికఅయ్యారు.

## బాధితుడిని పరామర్శించిన వేముల సుభాష్

**ప్రజాపక్షం/బుగ్గారం :** బుగ్గారం మండలం మద్దునూరు గ్రామానికి చెందిన మనోహర్ గౌడ్ రెండు రోజుల క్రితం ఈత చెట్టుపై నుండి పడి గాయపడిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్ బుధవారం మనోహర్ గౌడ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట మద్దునూరు మాజీ సర్పంచ్ బత్తుల తిరుపతి, గజ్జల తిరుపతి,గాజుల రవి తదితరులు పాల్గొన్నారు.